RNI-TELTEL/2017/72695

31 డిసెంబర్ 2022

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :301

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## నేడు మ. 12:30 గంటలకు కొత్త డీజీపీ అంజనీ కుమార్ బాధ్యతలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ నూతన డీజీపీగా అంజనీ కుమార్ శనివారం మధ్యా హ్నం 12:30 గంటలకు బాధ్యతలు స్వీకరించను న్నారు. లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి పలువురు పోలీసు ఉన్నతాధికారులు వివరాలు 2లో..

## న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు..

### సౌండ్ సిస్టమ్స్‌పై హైకోర్టు కీలక ఆదేశాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నూతన ఏడాది వేడుకలకు రాష్ట్రం ముస్తాబైంది. కరోనాతో మూడేళ్లు వేడుకలకు దూరంగా ఉన్న మందుబాబులు అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంచుతూ సర్కార్ ఉత్తర్వులు ఇవ్వడంతో భారీ ఎత్తున వేడుకలతో సంబరాలకు రెడీ అవుతున్నారు. కాగా ఈ వేడుకల్లో నిబంధనలను పాటించాలని, ఎటువంటి వ్యవహారాలు శృతిమించకుండా జాగ్రత్తగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని పోలీసులు పలు సూచనలు చేస్తున్నారు. రాత్రి 10 తర్వాత మ్యూజిక్ పెట్టొద్దని, నిర్దేశిత డెసిబుల్స్ మించి సౌండ్ పొల్యూషన్ చేయొద్దని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. జూబ్లిహిల్స్‌లోని పబ్‌లలో రాత్రి 10 గంటల తర్వాత మ్యూజిక్‌కు అనుమతి లేదని హైకోర్టు స్పష్టం చేసింది. గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను మార్చేందుకు.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం నిరాకరించింది. జూబ్లిహిల్స్‌లో జనావాసాల మధ్య పబ్‌లలో అర్ధరాత్రి వరకు మ్యూజిక్, సౌండ్ సిస్టమ్స్ వల్ల తీవ్ర ఇబ్బందులు -మిగతా 2లో

## న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కు రెడీ అయిన హైదరాబాద్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇయర్ ఎండ్ పార్టీలకు రెడీ అయింది హైదరాబాద్. పబ్బులు, రిసార్టుల్లో ఆఫర్లతో ఈవెంట్స్ ని ఏర్పాటు చేశారు ఆర్గనైజర్లు. కార్పొరేట్ బుకింగ్స్, ఫ్యామిలీ పార్టీ, క్రౌడ్ లౌడ్, గేటెడ్ పార్టీల పేరుతో రకరకాల ఈవెంట్స్ జరుపుతున్నారు. నగరంలోని పబ్బుల్లో బుకింగ్స్ ఫుల్ -మిగతా 2లో

## ఆఫర్లతో జనాలను ఆకట్టుకుంటున్న బేకరీలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** న్యూఇయర్ వేడుకలకు మహానగరం ముస్తాబవుతోంది. కొత్త సంవత్సరాన్ని గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకునేందుకు నగరవాసులు సిద్ధమవుతున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒకరు హ్యాపీ గా సెలెబ్రేట్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. న్యూఇయర్ సెలెబ్రేషన్స్ కేక్ కటింగ్ తో నే ప్రారంభంకానున్నాయి. దీంతో సిటీలో వివిధ రుచులతో కేక్స్ నోరూరిస్తున్నాయి. ఇప్పటికే ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తూ జనాలను ఆకట్టుకునేందుకు బేకరీలు నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. ఈ సారి గతం కంటే మంచి సేల్స్ ఉన్నాయని చాక్ లెట్ , వెనీలా, స్ట్రాబెర్రీ, చెర్రీస్ , కూల్ కేక్ లు యూత్ ను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. అంతేకాక రౌండ్ , -మిగతా 2లో

## న్యూ ఇయర్ వేడుకల్లో బీర్లకు మస్త్ గిరాకీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నేడు రాత్రి జరిగే న్యూ ఇయర్ వేడుకల కోసం ఈవెంట్ ఆర్గనైజర్స్ భారీ ఏర్పాట్లు చేశారు. వెయ్యికి పైగా బార్ అండ్ రెస్టారెంట్లు లిక్కర్ స్టాక్‌ను పెట్టుకున్నాయి. రాష్ట్రంలో -మిగతా 2లో



## ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతా కాల విడిది ముగిసింది. హకీం పేట విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళ్లారు. రాష్ట్రపతికి మం త్రులు, అధికారులు వీడ్కోలు పలికారు. శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము -మిగతా 2లో



## 5204 స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** స్టాఫ్ నర్స్ పోస్టులకు తెలంగాణ మెడికల్ హెల్త్ కేర్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 5వేల 204 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రిలీజైంది. డీఎంఈ, డీహెచ్ పరిధిలో 3,823 పోస్టులను భర్తీ చేయనున్నారు. వైద్య విధాన పరిషత్‌లో 757 పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థులు జనవరి 25 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని -మిగతా 2లో

## ప్రధానమంత్రి మోదీ తల్లి హీరాబెన్ కన్నుమూత

- అస్వస్థతతో రెండు రోజుల క్రితం ఆసుపత్రిలో చేరిన హీరాబెన్
- ట్విట్టర్ ద్వారా వెల్లడించిన నరేంద్రమోదీ
- వందేళ్ల అద్భుతం భగవంతుని పాదాల వద్ద విశ్రాంతి తీసుకుంటోందని ట్వీట్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తల్లి హీరాబెన్ మోదీ ఈ తెల్లవారు జామున 3.30 గంటల సమయంలో కన్నుమూశారు. ఆమె వయ సు 100 సంవత్సరాలు. రెండు రోజుల క్రితం ఆమె అస్వస్థతకు గురికావడంతో అహ్మదాబాద్‌లోని యూఎన్ మెహతా ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. -మిగతా 2లో

## తల్లి పాడె మోసి, చితికి నిప్పంటించిన మోదీ..

- గాంధీనగర్ లో హీరాబెన్ అంత్యక్రియలు
- అంతిమ కార్యక్రమానికి హాజరైన కుటుంబ సభ్యులు
- మహిమాన్వితమైన ఒక శతకం భగవంతుడి పాదాల చెంతకు చేరిందని మోదీ భావోద్వేగం



-మిగతా 2లో

## నాంపల్లిలో 'నుమాయిష్'కు సర్వం సిద్ధం...

### జనవరి 1 నుంచి ఎగ్జిబిషన్



**దేశంలోనే అతి పెద్ద పారిశ్రామిక ఎగ్జిబిషన్ నుమాయిష్**

**జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు ఎగ్జిబిషన్**

**మధ్యాహ్నం 3.30 గంటల నుంచి రాత్రి 10.30 వరకు ప్రదర్శన**

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హైదరాబా దులో ప్రతి ఏడాది నిర్వహించే పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన 'నుమా యిష్' కు రంగం సిద్ధమైంది. 'నుమా యిష్'కు ఎప్పట్లాగానే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వేదికగా నిలవనుంది. జనవరి 1న ప్రారంభమయ్యే ఈ ఎగ్జిబిషన్ ఫిబ్రవరి 15 వరకు జరగనుంది. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ ఉంటుంది. -మిగతా 2లో


## ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు నకిలీ వైద్యులు..

### సీబీఐ దర్యాప్తు



- ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ పూర్తి కాకుండానే సేవలు
- గల్ఫ్ దేశాలు, కేరళ తదితర ప్రాంతాల్లో ప్రాక్టీస్
- నకిలీ ధ్రువ పత్రాలతో మోసపూరిత వ్యవహారం

-మిగతా 2లో



## 1365 పోస్టులకు గ్రూప్ 3 నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ వరుసగా నోటిఫికేషన్లు విడుదల చేస్తోంది. తాజాగా గ్రూప్ 3 నోటిఫికేషన్ -మిగతా 2లో

## ఘోర రోడ్డు ప్రమాదం..

### గాయాలతో బయటపడ్డ క్రికెటర్ రిషభ్ పంత్.. పూర్తిగా దగ్ధమైన కారు



- ఉత్తరాఖండ్ నుంచి ఢిల్లీకి వెళ్తుండగా ప్రమాదం
- డివైడర్ ను ఢీకొన్న మెర్సిడెస్ బెంజ్ కారు
- స్వయంగా డ్రైవ్ చేస్తున్న పంత్

-మిగతా 2లో

## రిషబ్ పంత్ కోసం ప్రార్థిస్తున్నా

- రోడ్డు ప్రమాదంలో గాయపడిన పంత్
- ఢిల్లీ నుంచి ఉత్తరాఖండ్ వెళుతుండగా ఘటన
- రోడ్డు డివైడర్ ను ఢీకొట్టి మంటల్లో చిక్కుకున్న కారు
- పంత్ ను బయటి లాగిన బస్ డ్రైవర్
- ఈ ఘటన తనను కలచివేసిందన్న ప్రధాని మోదీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీమిండియా వికెట్ కీప ర్ బ్యాట్స్ మన్ రిషబ్ పంత్ ఈ వేకువజామున రోడ్డు ప్రమాదానికి గురయ్యాడన్న వార్త క్రీడాలోకాన్ని కుదిపేసింది. ఢిల్లీ నుంచి ఉత్తరాఖండ్ వెళ్లే క్రమంలో పంత్ నడుపుతున్న లగ్జరీ కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టి మంటల్లో చిక్కుకుంది. ఓ బస్ డ్రైవర్ వెంటనే స్పందించి -మిగతా 2లో

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు..

-మొదటి పేజి తరువాయి

ఎదుర్కొంటున్నామని స్థానికులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి రాత్రి 10 నుంచి ఉదయం 6 వరకు పబ్‌లలో మ్యూజిక్ ఉండరాదని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులను సవరించాలని కోరుతూ మూడు పబ్‌ల యాజమానులు న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవరిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. గతంలో విధించిన ఆంక్షలు యథాతథంగా కొనసాగుతాయని హైకోర్టు స్పష్టం చేసింది.

**ట్రాఫిక్ ఆంక్షలు**

కొత్త సంవత్సరానికి ఉత్సాహంగా స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్న ఔత్సాహికులకు పోలీసులు ట్రాఫిక్ అడ్వయిజరీ జారీ చేశారు. వేడుకలు, సంబరాల్లో పాల్గొనేవారు పలు నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందే. నూతన సంవత్సర వేడుకల వేళ శనివారం నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో శనివారం రాత్రి 10 నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. డిసెంబర్ 31న రాత్రి 10 గంటల నుంచి జనవరి 1 తెల్లవారుజామున 2 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ఈ మేరకు వివరాలను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు, అప్పర్ ట్యాంక్‌బండ్ మీదుగా వాహనాలను అనుమతించరు. ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్ వైపు వెళ్లే వాహనాలను నిరంకారి భవన్, రాజ్‌భవన్ రోడ్డు మీదుగా మళ్లించనున్నారు.

లిబర్టీ కూడలి, అప్పర్ ట్యాంక్‌బండ్ మీదుగా వెళ్లే వాహనాలను అంబేద్కర్ విగ్రహం వద్ద దారి మళ్లిస్తారు. మింట్ కాంపౌండ్ రోడ్డును మూసివేయనున్నారు. నల్లగుట్ట రైల్వే బ్రిడ్జి మీదుగా సంజీవయ్య పార్కు వైపు వెళ్లే వాహనాలను రాణిగంజ్ మీదుగా మళ్లిస్తారు. సికింద్రాబాద్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వెళ్లే వాహనాలను కవాడిగూడ కూడలి, లోయర్ ట్యాంక్‌బండ్ కట్టమైసమ్మ ఆలయం మీదుగా మళ్లించనున్నారు.

**ఉల్లంఘనులపై కఠిన చర్యలు**

ట్రాఫిక్ ఉల్లంఘనలపై డిసెంబర్ 31 రాత్రి పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో పాటు వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోనున్నారు. ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలను పాటించి సహకరించాలని సీపీ సీవీ ఆనంద్ కోరారు.

## ప్రధానమంత్రి మోదీ తల్లి హీరాబెన్ కన్నుమూత

-మొదటి పేజి తరువాయి

తల్లి మరణవార్తను మోదీ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. 'వందేళ్ల అద్భుతం భగవంతుని పాదాల వద్ద విశ్రాంతి తీసుకుంటోందని' పేర్కొన్నారు. ఆమె నిస్వార్థ కర్మయోగి అని, ఆమె జీవితం విలువలతో కూడుకున్నదని పేర్కొన్నారు. వందో పుట్టిన రోజు నాడు తాను తన తల్లిని కలిశానని గుర్తు చేసుకున్నారు. ఆమె ఎప్పుడూ తనతో ఓ విషయాన్ని చెప్పేవారని, విజ్ఞతతో పనిచేయాలని, జీవితాన్ని స్వచ్ఛంగా గడపాలని చెప్పేవారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ తరచూ తన తల్లి గురించి చెబుతూ ఉండేవారు. ఇద్దరి మధ్య ఉన్న బంధాన్ని నెమరు వేసుకునేవారు. ఇటీవల గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు తల్లిని కలుసుకున్నారు.

## తల్లి పాడె మోసి, చితికి నిప్పంటించిన మోదీ..

ప్రధాని మోదీ మాతృమూర్తి హీరాబెన్ అంత్యక్రి యలు గుజరాత్ లోని గాంధీనగర్ లో ముగిశా యి. వందేళ్ల వయసులో ఆమె కన్నుమూశారు. ప్రధాని మోదీ ఆమె పాడెను మోశారు. అనంతరం తన తల్లి చితికి నిప్పంటించారు. అంతిమ కార్యక్రమాలకు మోదీ కుటుంబ సభ్యులందరూ హాజరయ్యారు. మరోవైపు తన తల్లిని ఉద్దేశించి మోదీ భావోద్వేగంతో కూడిన ట్వీట్ చేశారు. 'ఒక మహిమాన్వితమైన శతకం భగవంతుడి పాదాల చెంతకు చేరింది. అమ్మ జీవితం ఒక తపస్సులాంటిది. సన్యాసినిలా, కర్మయోగిలా, విలువలకు కట్టుబడిన వ్యక్తిలా నిస్వార్థ జీవితాన్ని గడిపారు. ఆమెలో త్రిమూర్తులు కొలువైనట్టు భావిస్తున్నా' అని భావోద్వేగానికి గురయ్యారు.

## ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు నకిలీ వైద్యులు..

సీబీఐ దేశవ్యాప్తంగా నిర్వహించిన సోదాల్లో తెలుగు రాష్ట్రాల కు చెందిన ఆరుగురు నకిలీ వైద్యుల గుట్టు బయటకు వచ్చిం ది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, రాష్ట్రాల మెడికల్ కౌన్సిళ్ల వద్ద నకిలీ ఫారీన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ పత్రాలతో నమోదు చేసుకున్న కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా గురువారం దేశవ్యాప్తంగా 91 ప్రాంతాల్లో సోదాలు కూడా చేపట్టింది. 2011-2022 మధ్య ఉక్రెయిన్, చైనా, నేపాల్ దేశాల్లో వైద్య విద్యను చదివిన 73 మంది సీబీఐ నిఘాలో ఉన్నారు. వీరిలో ఏపీ, తెలంగాణకు చెందిన ఆరుగురు నకిలీ వైద్యులు.. గల్ఫ్ దేశాల్లో, కేరళ, ఇతర ప్రాంతాల్లో వైద్యులుగా ప్రాక్టీస్ చేస్తున్నట్టు గుర్తించారు. వీరిపై సీబీఐ క్రిమినల్ కేసులను నమోదు చేసింది. కాజీపేటకు చెందిన గుడిమల్ల రాకేశ్ కుమార్, చేవెళ్లకు చెందిన శ్రీనివాసరావు, వరంగల్ కు చెందిన మహమ్మద్ ఫసీయుద్దీన్, లింగంపల్లికి చెందిన బి హరికృష్ణా రెడ్డి, విజయవాడకు చెందిన మారుపిళ్ల శరత్ బాబు, విశాఖపట్నంకు చెందిన గొర్ల వెంకట రాజ వంశీపై కేసులు నమోదు చేసినట్టు తెలుస్తోంది. వీరంతా ఫారీన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ పరీక్ష ఉత్తీర్ణులు కాకుండానే సేవలు అందిస్తున్నట్టు గుర్తించారు. ఈ కేసును సీబీఐకి అప్పగించినట్టు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సునీల్ కుమార్ గుప్తా వెల్లడించారు.

## రిషబ్ పంత్ కోసం ప్రార్థిస్తున్నా

-మొదటి పేజి తరువాయి

పంత్ ను కారు నుంచి బయటికి తీసుకువచ్చాడు.

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఓవైపు మాతృమూర్తి మరణం తాలూకు విషాదంలో ఉన్నప్పటికీ, పంత్ యాక్సిడెంట్ లో గాయపడ్డాడన్న వార్త ఆయనను కలచివేసింది. ప్రముఖ క్రికెటర్ రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదానికి గురికావడం తనను విచారానికి గురిచేసిందని మోదీ ట్వీట్ చేశారు. పంత్ క్షేమంగా ఉండాలని, ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

## 1365 పోస్టులకు గ్రూప్ 3 నోటిఫికేషన్ విడుదల

-మొదటి పేజి తరువాయి

విడుదల అయ్యింది. మొత్తం 1365 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. అర్హులైన అభ్యర్థులు జనవరి 24 నుండి ఫిబ్రవరి 23 వరకు ఆన్?లైన్?లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. నిన్న గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసిన టీఎస్ పీఎస్సీ స్టాఫ్ నర్సుల ఉద్యోగాల భర్తీకి కూడా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇక గ్రూప్ 2లో 768 పోస్టులకు నిన్న నోటిఫికేషన్ విడుదల చేశారు. వచ్చే ఏడాది జనవరి 18 నుంచి గ్రూప్ దరఖాస్తులను స్వీకరించనున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం..

టీమిండియా స్టార్ క్రికెటర్ రిషభ్ పంత్ ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆయన ప్రయాణిస్తున్న కారు డివైడర్ ను ఢీకొట్టింది. దీంతో క్షణాల్లోనే కారులో మంటలు చెలరేగాయి. ఉత్తరాఖండ్ నుంచి ఢిల్లీకి తన మెర్సిడెస్ బెంజ్ కారులో ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఆ సమయంలో కారును స్వయంగా పంత్ డ్రైవ్ చేస్తున్నాడు. ఉత్తరాఖండ్ లోని రూర్కీ సమీపంలో ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో కారులో పంత్ మాత్రమే ఉన్నాడని ఉత్తరాఖండ్ డీజీపీ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులో మంటలు చెలరేగాయని... ఈ క్రమంలో, కారు అద్దాలను పగులగొట్టి, వాహనం నుంచి పంత్ బయటకు వచ్చారని వెల్లడించారు. ఈ ప్రమాదంలో పంత్ తలకు, మోకాలికి గాయాలయ్యాయి. వీపు భాగం కాలింది. కాలికి ఫ్రాక్చర్ అయింది. వెంటనే ఆయనను రూర్కీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం డెహ్రాడూన్ లోని ఆసుపత్రికి షిఫ్ట్ చేశారు. డ్రైవ్ చేస్తున్న సమయంలో ఒక క్షణం నిద్రలోకి జారుకోవడం వల్లే ప్రమాదం సంభవించిందని భావిస్తున్నారు. పంత్ ప్రాణాలతో బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని క్రికెట్ సహచరులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కు రెడీ అయిన హైదరాబాద్

-మొదటి పేజి తరువాయి

అయ్యాయి. అలాగే నగర శివార్లలోని ఫామ్ హౌజ్ లు, రిసార్టుల్లో సెలబ్రేషన్స్ జరుపుతున్నారు.

శనివారం రాత్రి జరిగే వేడుకల కోసం ఈవెంట్ ఆర్గనైజర్స్ అరెంజ్ మెంట్స్ పూర్తి చేశారు. వెజ్, నాన్ వెజ్ తో.. అన్ లిమిటెడ్ ఫుడ్, అన్ లిమిటెడ్ లిక్కర్ తో.. ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించి.. పబ్లిక్ ను అట్రాక్ట్ చేస్తున్నారు.

## ఆఫర్లతో జనాలను ఆకట్టుకుంటున్న బేకరీలు

-మొదటి పేజి తరువాయి

కోన్ , కార్టూన్ బొమ్మల కేకులు చిన్న పిల్లలను ఆకట్టుకుంటున్నాయి. న్యూ ఇయర్ అనగానే కేక్ మేకింగ్ తో బెకర్స్ బిజీగా కనిపిస్తున్నారు. కప్ కేక్స్ లో కూడా ఈ సారి మంచి థీమ్ తో చాలా రకాల వెరైటీలు చేశామని అంటున్నారు బేకారి నిర్వాహకులు.

రెగ్యులర్ గా ఉండే కెక్స్ తో పాటు వెరైటీ డిజన్స్ లో కెక్స్ ను రెడీ చేస్తున్నారు చెఫ్స్.. కిలో కేక్ ధర 500 వందల నుంచి 4000 వరకు ఉంటుంది. కొందరు తమ ఇంట్లో కేక్ కట్ చేయడం తో పాటు తమకు తెల్సిన వారికీ కూడా ఇవ్వడం ఒక సెంటిమెంట్ గా చెపుతున్నారు పబ్లిక్.. పోయిన రెండు సంవత్సరాలు కోవిడ్ కారణంగా వేడుకలకు దూరంగా ఉన్న వారు కూడా ... ఈ ఏడాది గ్రాండ్ సెలెబ్రేషన్స్ జరుపుకుంటామని చెపుతున్నారు.

## ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది

-మొదటి పేజి తరువాయి

26వ తేదీన హైదరాబాద్ కు వచ్చారు. నాలుగు రోజుల పాటు బిజీగా గడిపారు. బొల్లారంలోని యుద్ధ స్మారకం దగ్గర నివాళు లర్పించారు. డిసెంబర్ 27న నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ విద్యా సంస్థను విజిట్ చేశారు. విద్యార్థులు, ఫ్యాకల్టీతో సమావేశమయ్యారు. డిసెంబర్ 28న భద్రాచలం సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. ప్రసాద్ పథకాన్ని ప్రారంభించారు. వరంగల్ లోని రామప్ప ఆలయాన్ని దర్శించారు. నిన్న నారాయణమ్మ కాలేజ్ ను విజిట్ చేశారు. ఆ తర్వాత ముచ్చింతల్ లోని రామానుజాచార్య విగ్రహాన్ని సందర్శించారు. ఇవాళ ఉదయం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని రాష్ట్రపతి ముర్ము దర్శించుకున్నారు . మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్న ముర్ము.. 3గంటల 40 నిమిషాలకు హకీంపేట నుంచి ఢిల్లీ పయనమయ్యారు.

## నాంపల్లిలో 'నుమాయిష్' కు సర్వం సిద్ధం...

-మొదటి పేజి తరువాయి

ఈ 82వ ఆలిండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో 2,400 స్టాళ్లు ఏర్పాటు చేశారు. వీటిలో విదేశీ సంస్థలకు చెందిన స్టాళు కూడా ఉన్నాయి. కాగా, 'నుమాయిష్'లో ఈసారి టికెట్ ధర పెంచారు. గతంలో రూ.30 ఉన్న టికెట్ ధరను ఇప్పుడు రూ.40కి పెంచారు. ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారులకు ప్రవేశం ఉచితం అని నిర్వాహకులు తెలిపారు. ఎగ్జిబిషన్ కు వచ్చే వారి వాహనాలకు ఉచిత పార్కింగ్ సదుపాయం కల్పిస్తున్నారు. స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులకు ప్రచారం, ప్రోత్సాహం అందించాలన్న ఉద్దేశంతో 1938లో 'నుమాయిష్' ప్రారంభమైంది. అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఈ పారిశ్రామిక ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. మొదట్లో 50 స్టాళ్లతో ప్రారంభమైన 'నుమాయిష్' ఇప్పుడు 2 వేలకు పైగా స్టాళ్లతో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రదర్శనగా గుర్తింపు తెచ్చుకుంది. హైదరాబాదులో నిర్వహించే 'నుమాయిష్' ను నిత్యం 45 వేలమంది సందర్శిస్తారని అంచనా. కాగా, 2019లో నిర్వహించిన 'నుమాయిష్' లో భారీ అగ్నిప్రమాదం జరిగి వందలాది స్టాళ్లు కాలిబూడిదయ్యాయి. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈసారి ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. స్టాళ్ల నిర్వాహకులు ఎక్కడా వంటలు చేయకుండా నిషేధించారు. రెండు ఫైరింజన్లను అందుబాటులో ఉంచనున్నారు. విద్యుత్ వైర్లు, గ్యాస్ పైపుల విషయంలో అత్యంత భద్రమైన ఏర్పాట్లు చేసుకోవాలని స్టాళ్ల నిర్వాహకులకు అగ్నిమాపక శాఖ స్పష్టం చేసింది. ప్రతిస్టాల్ లోనూ ఫైర్ ఎక్స్ టింగ్విషర్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొంది.

## న్యూ ఇయర్ వేడుకల్లో బీర్లకు మస్త్ గిరాకీ

-మొదటి పేజి తరువాయి

మొత్తం 2,620 వైన్ షాపులు ఉన్నాయి. రోజు వారి కంటే పండగలు, స్పెషల్ ఈవెంట్స్ ఉన్న సమయాల్లోనే లిక్కర్ అమ్మకాలు జోరుగా సాగుతాయి. అయితే ఈ ఏడాది రేపే చివరి రోజు కావడంతో.. ఇప్పటికే అమ్మకాలు జోరందుకున్నాయి. మరోవైపు గోడౌన్స్ నుంచి వైన్స్, రెస్టారెంట్లకు లిక్కర్‌ను తరలిస్తున్నారు. ఈఏడాది బీర్ సేల్స్ ఎక్కువగా ఉంటుందని లిక్కర్ షాప్ నిర్వాహకులు చెబుతున్నారు. మరోవైపు ధరల వ్యత్యాసం వల్ల కూడా బీర్‌కు గిరాకీ ఎక్కువగా ఉంటుందంటున్నారు. అన్ లిమిటెడ్ లిక్కర్‌తో ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించారు. మరోవైపు న్యూఇయర్ ఈవెంట్స్ పై తెలంగాణ పోలీసులు గట్టి నిఘా పెట్టారు. అర్థరాత్రి ఒంటిగంట వరకే వేడుకలకు పర్మిషన్ ఇచ్చారు. రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## 5204 స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

-మొదటి పేజి తరువాయి

అధికారులు తెలిపారు. సీఎం కేసీఆర్ హామీ మేరకు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వేగంగా జరుగుతున్నట్లు మంత్రి హరీశ్ రావు ట్వీట్ చేశారు. మొత్తం 7వేల 320 పోస్టులకు రిక్రూట్?మెంట్ చేపట్టగా.. ఇప్పటికే 969మందిని తీసుకోవడం జరిగిందన్నారు. కొత్తగా 5వేల 204 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామని.. త్వరలోనే స్టాఫ్ నర్సుల భర్తీ ప్రక్రియ పూర్తవుతుందని ట్వీట్ చేశారు.

## నూతనంగా ఎన్నికైన యూనియన్ కమిటీ సభ్యులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి డాక్టర్ అంజి యాదవ్



**కోదాడ** : ఇటీవల యాదగిరిగుట్టలో టియుడబ్ల్యూజే హెచ్ 143 ఉమ్మడి నల్లగొండ జిల్లా సమావేశంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మల్లె బోయిన అంజి యాదవ్ అన్నారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణంలోని స్థానిక అంజన్ గ్యాస్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన కారంగుల అంజి గౌడ్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్ ,ప్రెస్ క్లబ్ జిల్లా కోశాధికారి పడిశాల రఘు ,యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బంకా వెంకట రత్నం లను శాలువలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సత్తిరాజు పూర్ణచందర్రావు మాతంగి సురేష్ హరి బీసీ సంఘం నాయకులు కొలిచలం శ్రీను కమలాకర్ నవీన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్ల సమావేశం...

**కోదాడ** : సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణములోని మున్సిపాలిటీ కమిషనర్ ఆదేశానుసారం మునిసిపల్ కౌన్సిలర్ల కు సమావేశం సమయం , తేదీ నిర్ణయించి మున్సిపాలిటీలో ఉన్న బడ్జెట్ ఆధారంగా ప్రభుత్వ ప్రాధాన్యత క్రమంలో పనుల నిర్ణయించి ఎజెండా తయారు చేస్తే ,గౌరవ కౌన్సిల్ సభ్యులకు పంపించి ,30/12/2022 తేదీన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . కానీ దురదృష్టవశాత్తు ఎజెండాలో లేని కమాటీల అంశం లేవనెత్తి సభను సజావుగా జరగనివ్వకుండా ఓ గంటసేపు వాయిదా వేయడం జరిగింది. తర్వాత జరిగిన మీటింగ్ లో కూడా అదే అంశంపై ప్రస్తావన . ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం నియామకాలు చెల్లదు అని, దాని గురించి ఇక్కడ నిర్ణయాలు తీసుకోలేము అని, ఉన్నత అధికారులను సంప్రదించి సలహాలు సూచన తీసుకుంటామని అని చెప్పిన ప్రస్తుతం ఎజెండా గురించి చర్చించుకుందాం అని చెప్పిన కానీ మాట వినకుండా కొంతమంది అధికార పార్టీ కౌన్సిలర్లు బయటకు వెళ్లడం చాలా బాధాకరమని, అభివృద్ధిని అడ్డుకుంటూ రాజకీయాలు చేయడం బాధాకరం .ఇప్పటివరకు పనిచేసిన వారికి జీతాలు ఇవ్వటానికి మేము వ్యతిరేకం కాదని ప్రభుత్వం 20/ 12 /2022 తేదీన కామాటీల కాంట్రాక్టు రద్దు చేయడం జరిగింది. అప్పటివరకు పనిచేసిన వారికి జీతాలు ఇవ్వాలని నిర్ణయించాము. తదుపరి మీటింగ్లో అనుమతి తీసుకుంటాము.

## నేడు మ. 12:30 గంటలకు కొత్త డీజీపీ అంజనీ కుమార్ బాధ్యతలు

-మొదటి పేజి తరువాయి

హాజరు కానున్నారు. ఇక ప్రస్తుత డీజీపీ మహేందర్ రెడ్డి పదవీకాలం శనివారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ స్టేట్ పోలీసు అకాడమీలో మహేందర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం జరగనుంది. ఉదయం 8:25 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మహేందర్ రెడ్డి ఐపీఎస్‌గా 36 ఏండ్ల పాటు సుదీర్ఘ సేవలందించారు. పోలీసు శాఖలో సాంకేతికతతో విప్లవాత్మక మార్పులు తెచ్చారు మహేందర్ రెడ్డి.

# రైతు బీమా ప్రొసీడింగ్ కాపీల అందజేత



రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో రెండు కుటుంబాలకు రైతు భీమా ప్రొసీడింగ్ కాపీలను శుక్రవారం బాల్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ రైతు వేదిక భవనంలో శుక్రవారం ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి,మండల వ్యసాయఅధికారి మహేందర్ రెడ్డి నాయకులతో కలిసి 2 రైతు భీమా ప్రొసీడింగ్ కాపీలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్కొండ మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన కత్తి రాజన్న,కత్తి గంగారం ఇద్దరు రైతులు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ5 లక్షలు రైతు బీమా భీమా ప్రొసీడింగ్ కాపీలను బాధిత కుటుంబాలకు అందజేశామని వారు తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుభీమా పథకాన్ని ప్రవేశ పెట్టారని రైతుపై ఒక్కరూపాయి కూడా భారం పడకుండా ఇన్సూరెన్స్ కంపెనీకు ప్రభుత్వమే ఖర్చులు భరిస్తూ రైతుభీమా అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.రైతు మరణించిన వారం రోజుల లోపే రైతు నామిని ఖాతాలో రూ5 లక్షలు జమ అవుతున్నాయని తెలిపారు,లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్ , మంత్రి ప్రశాంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ నాగులపల్లి రాజేశ్వర్,బాల్కొండ సర్పంచ్ భూస సునీత, జలల్ పూర్ సర్పంచ్ గడ్చందా కల్పన అనిల్,ఉప సర్పంచ్ లింభారెడ్డి, కిసాన్ నగర్ ఎంపీటీసీ అనుగుల రాంరాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ మండల వైస్ చైర్మన్ వేంపల్లి పెద్ద రాజేశ్వర్,జక్క రాజేశ్వర్,నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్,గడ్చందా ప్రదీప్,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వేంపల్లి చిన్న రాజేశ్వర్,సయ్యద్ మాజారోద్దీన్,సొసైటీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ గౌడ్, ఏఈఓ కృష్ణవేణి,గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిప్పెరా అశోక్, సభ్యులు జక్కం నరేష్,రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
# కంటి వైద్య శిబిరం.



కామరెడ్డి జిల్లా పిట్లం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం డాక్టర్ హరికిషన్ రావు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 మందికి కంటి చికిత్సలు చేయగా అందులో పది మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం బోధన్ కంటి ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు. మిగతా వారికి కంటి చూపుకు ఆకు కూరలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని కంటిపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ట్రెజరర్ ఎస్ వి కిషన్, ఎల్ ఎన్ డి సంతోష్ ,ఆరోగ్య కార్యకర్త ఎం సిద్ధి రమ గౌడ్, శిక్షణ వైద్య బృందం డాక్టర్ జి భవాని, డాక్టర్ పూజ ,డాక్టర్ ఆయేషా సాధ్య డాక్టర్ రత్నం, డాక్టర్ షాహిద్ హజ్మతుల్ల, మరియు పేషెంట్లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు నూతన సంవత్సర డైరీ అందజేత.



కామారెడ్డి జిల్లా పిట్లం మండల తాసిల్దార్ రామ్మోహన్ రావుకు, నూతన సంవత్సర డైరీ ఆర్యవైశ్య పిట్లం పట్టణ అధ్యక్షులు గంగా ప్రవీణ్, అందజేశారు.పట్టణ అధ్యక్షులు కేంద్రంలో, శుక్రవారం నాడు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త , ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు గంగ ప్రవీణ్ గుప్తా, అధికారులకు, నూతన సంవత్సర సందర్భంగా నూతన ధైర్యంలో అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని నూతన సంవత్సర డైరీలను తహసిల్దార్ రామ్మోహన్ రావు , పంచాయతీ కార్యదర్శి యాదగిరికి 2023 నూతన సంవత్సర డైరీలను అందజేసినట్లు తెలిపారు .

## న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోండి డోర్నకల్ సీఐ జూపల్లి వెంకటరత్నం



డోర్నకల్ పట్టణ, మండల ప్రజలు సంతోషంగా న్యూఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని డోర్నకల్ సీఐ జూపల్లి వెంకటరత్నం కోరారు. మండలంలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు చూసుకోవాలని 31 సాయంత్రం నుంచి డోర్నకల్ పట్టణ కేంద్రంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్ నాలుగు వైపులా ఉంటుందని తెలిపారు. వాహనదారులు త్రిబుల్ డ్రైవ్ చేయవద్దని ,మద్యం సేవించి నడపరాదని ,మైనర్లు చేతికి బండ్లు ఇవ్వవద్దని అలా మైనర్లు రోడ్డుపైకి వస్తే బైకు యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం వ్యాపారులు సమయపాలన పాటించాలని కోరారు. కరోనా వెంటాడుతూనే ఉందని ప్రజలు గుంపులుగా ఉండకూడదని తెలిపారు. వీలైనంతవరకు మాస్కులు ధరించి న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.అడ్వాన్స్ గా డోర్నకల్ పట్టణ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## దేశానికి గొప్ప నాయకున్ని అందించిన పుణ్యవతి హీరాబెన్



**కుత్బుల్లాపూర్** :ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి హీరా బెన్ శివైక్యం చెందడం పట్ల మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సంతాంపం వ్యక్తం చేసారు. షాపూర్ నగర్ లోని ఆయన నివాసంలో బీజేపీ నాయకులతో కలిసి హీరాబెన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. నరేంద్ర మోడీ లాంటి ఒక గొప్ప మహా పురుషున్ని దేశానికి అందించిన పుణ్యవతి అని, కొడుకు ముఖ్య మంత్రి, ప్రధాని అయినా హంగులకు, ఆర్భాటాలకు దూరంగా ఉన్న గొప్ప మహా తల్లి అని మాజీ ఎమ్మెల్యే కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ కి కుత్బుల్లాపూర్ ప్రజలందరి తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కాకతీయ యూనివర్సిటీ ఉద్యమకారులు
# V/S ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



- దశాబ్ద కాలం ఉద్యమాలు చేసిన చరిత్ర మాది
- కాంట్రాక్టు వర్కులకోసం మా పార్టీ లోకి వచ్చిన చరిత్ర నీదీ అయిన అక్కున చేర్చుకున్నాం
- ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థి ఉద్యమకారులం త్వరలో పార్టీ అధినేతని కలిసి పూర్తి వివరాలు ఇస్తాం
- బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు పాలమాకుల కొమురయ్య

హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ లో బిఆర్ఎస్వి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్వి విద్యార్థుల పైన అక్రమ కేసులను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, తన వ్యాపారం కోసం మా బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుల పైన పోలీసులను అడ్డుపెట్టుకొని కేసులు పెట్టిస్తున్నారని, ఇరిగేషన్ శాఖ మరియు నీటి పారుదల శాఖ పరిమిషన్ ఇచ్చినప్పటికి ,కుట్రపూరితంగా నన్ను అడ్డుకుంటున్నారని, గత 15 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ విద్యార్థి భాగంలో పనిచేస్తున్నానని, తెలంగాణ ఉద్యమంలో కూడా క్రియాశీలకంగా పనిచేశానని, నన్ను ఆర్థికంగా దెబ్బతీయడం కోసమే ధర్మ రెడ్డి ఇలాంటి పాల్పడుతున్నారని, ఇట్టి విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు కేటీఆర్ ను కలుస్తామని న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆపబోమని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కేయూ జాక్ వ్యవస్థాపక సభ్యులు మంద వీరస్వామి, టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పాలమాకుల కొమురయ్య, యూనివర్సిటీ ఇంచార్జ్ ,అధ్యక్షులు జెట్టి రాజేందర్, బైరపాక ప్రశాంత్ అర్బన్ కోఆర్డినేటర్స్ ఆరూరి రంజిత్, గంద్రకోట రాకేష్ యాదవ్, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, కందికొండ తిరుపతి, మెట్టు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం పోచమ్మ బస్తీలో ఎమ్మెల్యే పాదయాత్ర...

## నూతన సంక్షేమ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే...





**కుత్బుల్లాపూర్** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని పోచమ్మ బస్తీలో సుమారు రూ.39 లక్షలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లనుఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. బస్తీ వాసులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తైన సందర్భంగా బస్తీ వాసులతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర చేశారు. అనంతరం బస్తీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులంతా ఐకమత్యంతో ఉంటూ ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వములో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో ఎన్ని నిధులకైన వెనుకాడబోమని, ప్రతి బస్తీ, కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గత పాలకుల హాయంలో అభివృద్ధికి నోచుకోని అనేక బస్తీలను, కాలనీలను బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేక దృష్టి వహించి మెరుగైన మౌలిక వసతులు కల్పించామన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో కార్యక్రమాలతో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్ ను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఈ రూపాదేవి, సీనియర్ నాయకులు మీర్జా రషీద్ బైగ్, కస్తూరి బాల్ రాజ్, ఆబిద్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ మరియు సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, ఉపాధ్యక్షులు రఘునాథ్, వినోద, రమేష్, ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ నవీన్, జాయింట్ సెక్రటరీలు అశోక్, సాయి ప్రకాష్, శ్రీకాంత్, క్యాషియర్ ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు శేఖర్, సయ్యద్ ఫెరోజ్, మునీర్, కార్యవర్గ సభ్యులు జనార్ధన్, సుజాత, రాజు, రవి, హేమ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల రాస్తారోకో



**కుత్బుల్లాపూర్** హిందువుల అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే .... అయ్యప్ప స్వామిని బైరి నరేష్ దూషించడంతో అతని పై కేసు నమోదు చేసి పిడి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మారం రైల్వేగేట్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.కార్యక్రమంలో పర్ష గురు స్వామి రాజబోయిన రవి రామ్ గురుస్వామి గట్టికోప్పుల రాంబాబు నాయిని భరత్ పరుశరాజు జక్కుల రాజు మొగిలి స్వామి చందు గురుస్వామి గోపి స్వామి రాజేష్ స్వామి బట్టు రాజు ప్రసాద్ విక్రమ్. అనిల్ నాగరాజు పాల్గొనడం జరిగింది

## సి.సి.రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన దుందిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ...





**కుత్బుల్లాపూర్** :కుత్బుల్లాపూ ర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపెట 24 మరియు 25వ వార్డులలో అక్షరాల రూ.1.29 కోట్ల వ్యయంతో నూతన సి.సి.రోడ్డు, అండర్ గ్రౌండ్ నిర్మాణ పనులను ప్రారంభించిన దుందిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ఈ సందర్భంగా క్రిష్ణవేణి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతూ ఎప్పటికప్పుడు పరిష్కార చేపడుతున్నట్లు వారు తెలిపారు. కాలనీలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. మునిసిపాలిటీ పరిధిలోని ఉన్న ప్రధాన సమస్యలు, ధీర్ఘాకాలంలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్ , కౌన్సిలర్లు అనంత స్వామి , మాదాసు వెంకటేష్ , ఎంబారి లక్ష్మి ఆంజనేయులు , శంభీపూర్ క్రిష్ణ , గోపాల్ రెడ్డి , శంకర్ నాయక్ , ఎక్స్ సర్పంచ్ నర్సింగ్ రావు , దుండిగల్ మునిసిపల్ బీఅర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షులు మనోజ , పార్టీ జనరల్ సెక్రెటరీ శామీర్ పేట రంగయ్య , మాజీ ఉప సర్పంచ్లు రాఘువేందర్ గౌడ్ , అమర్నాథ్ , 24వ వార్డు ప్రెసిడెంట్ రమేష్, 25వ వార్డు ప్రెసిడెంట్ లక్ష్మణ్ , 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్ , 24వ వార్డు జనరల్ సెక్రెటరీ శోభన్ , మాజీ వార్డు సభ్యులు ఉప్పరి బాలకృష్ణ , నర్సింహ , శ్రీనివాస్ గుప్త, శ్రీకాంత్ గుప్త, స్థానికులు, బీఅర్అస్ పార్టీ కుటుంబ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు




మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగు మీద అవగాహన మరియు రైతు చైతన్యవంతం చేయు కార్యక్రమము వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ పంట వేయడానికి ప్రభుత్వము ఎస్సీ ఎస్టీ రైతులకు 100% రాయితీతో ,ఇతర రైతులకు 90% రాయితీతో నాలుగు సంవత్సరాల వరకు మెయింటినెన్స్ గా ఎకరానికి ఒక సంవత్సరమునకు 4200 రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది .ఎకరానికి 10 శాతం చొప్పున మాత్రమే 1200 రూపాయలు మొక్కలకు మాత్రమే రైతు చెల్లిస్తున్నారు . డ్రిప్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే ఏర్పాటు చేస్తుంది.. దీనికి మాత్రమే జీఎస్టీ చెల్లించుకోవలెను. దీనిలో అంతర పంటలు మొక్కలు ఎత్తుగా పెరిగే వరకు అంతర్పంటలు పండించుకోవచ్చును. నీళ్ళ సౌకర్యం ఉన్న రైతులందరూ ఆయిల్ ఫామ్ పంటలవైపు దృష్టి పెట్టాలని రైతులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూలా మధుకర్ రెడ్డి ,మండల వైఎస్ ఎంపీపీ తాతా గణేష్, రామచంద్రపురం సర్పంచ్ పోలపాక వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్ఎస్ఎస్ మెంబర్ సోమిరెడ్డి, మండల కోఆర్డినేటర్ రేఖ ఉప్పలయ్య , మండల వ్యవసాయ అధికారి బానోత్ రాంజీ ,మండల ఉద్యాన గ్రామ శాఖాధికారి వరుణ్, గ్రామ కో ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, ఏ ఈ ఓ జి సురేష్ ,పి అఖిల్ ,తేజస్వి ,బాలాజీ, ఆత్మ మెంబర్ ఆర్ శ్రీనివాసరావు రైతులు మరియు డీలర్లు పాల్గొనడం జరిగినది...

## మనస్తాపానికి గురై యువతి ఆత్మహత్య



సూర్యాపేట జిల్లా మద్దిరాల గ్రామానికి చెందిన చామకూరి రాములు పెద్ద కూతురు అయిన సంద్య కు సుమారు 10 సం,, ల క్రితం కుక్కడం గ్రామానికి చెందిన గునగంటి ఆంజనేయులు తో వివాహం కాగా వారికి ఒక కూతురు, ఒక కుమారుడు సంతానం కలిగినారు. వారు కుటుంబ సభ్యులు హైదరాబాద్ నందు ఉంటూ ఆమె భర్త రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఆ క్రమంలో నే శ్రీకాకుల%శీ% జిల్లాకు చెందిన బొంది కల్పనతో అక్రమ సంబందం పెట్టుకొని సంద్యను దూరం పెట్టి ఆమె ను తన భర్త , అత్త గునగంటి పద్మ, మామ గునగంటి నాగయ్య మరియు కల్పన కలిసి వేదిపులకు గురి చేసి తన తల్లి ఇంటికి వెళ్లగొట్టగా నిన్నటి రోజు తేదీ 29.12.2022 గురువారం రోజున ఆమె తల్లిదండులు పొలం పనులకు వెళ్ళగా ఆమె ఒక్కతే ఇంటి వద్ద ఉండి వాళ్ళ వేదింపుల కారణంగా మనస్తాపానికి గురై తన తల్లిగారింటి వద్ద మద్దిరాల లో సాయంత్రం 5 గంటలకు వంటగదిలి రేకుల కింద ఉన్న ఇనుప రాడ్డుకు చూన్నితో ఊరి వేసుకొని చనిపోయినది. మృతురాలు తల్లి అయిన చామకూరి నిర్మల ఫిర్యాదు మేరకు మద్దిరాల ఎస్ఐ వెంకన్న గౌడ్ వారి నలుగురి పై కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి, మృతురాలి శవమును ఆమె తల్లిదండ్రులకు అప్పగించినారు.

## ఢిల్లీ ప్రతిష్టాత్మక గణతంత్ర దినోత్సవ క్యాంపుకు తిరుపతి ఎంపిక

- ప్రిన్సిపల్ డాక్టర్ కె. జ్యోత్స్నప్రభ



ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ ఎన్.సి.సి. క్యాడెట్ ఎ. తిరుపతి (బీ.కాం రెండవ సంవత్సరం) ఢిల్లీ లో జరిగే 74 వ గణతంత్ర దినోత్సవ క్యాంపుకు ఎంపిక అయ్యాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. జ్యోత్స్నప్రభ పత్రిక ప్రకటన తెలిపారు. డైరెక్టర్ జనరల్ ఎన్.సి.సి. ఢిల్లీ ఆధ్వర్యములో జరిగె ఈ క్యాంపునకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్.సి.సి. డైరెక్టరేట్ నుండి సుమారు 120 మంది క్యాడెట్స్ పాల్గొననున్నారు. దేశం లోని 17 ఎన్.సి.సి. డైరెక్టరేట్స్ నుండి సుమారు 2000 మంది క్యాడెట్స్ ఈ ప్రతిష్టాత్మక గణతంత్ర దినోత్సవ క్యాంపు లో పాల్గొననున్నారు. 30 డిసెంబర్ నుండి 29 జనవరి 2023 వరకు 31 రోజులపాటు జరిగె ఈ నేషనల్ క్యాంపు లో కళాశాల ఎన్.సి.సి. క్యాడెట్ ఎ.తిరుపతి జనవరి 28 నాడు భారత ప్రధాని నరేంద్ర మోడీ కి యిచ్చే గౌరవ వందనం (గార్డ్ అఫ్ హానర్) ప్రధానమంత్రి ర్యాలీ లో పాల్గొంటాడని కళాశాల ఎన్.సి.సి. విభాగం ఆఫీసర్ సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ ధన్ రాజ్ తెలియజేశారు. ఎన్.సి.సి. లోనే అతిపెద్ద క్యాంపునకి కళాశాల క్యాడెట్ ఎంపిక కావడం పట్ల వైస్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసరెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, డా.శంకర్,డా. సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, డా. సునీత, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కోక్యాడెట్స్, విద్యార్థులు క్యాడెట్ తిరుపతి కి అభినందనలు తెలిపారు.

## బాల్కొండ లో అయ్యప్ప స్వాముల ధర్నా రాస్తారోకో





బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప స్వాములు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. బైరి నరేష్ అనే హేతువాది హిందుత్వంపై అయ్యప్ప స్వాముల పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను వన్నెల్ బి చౌరస్తా వద్ద స్వాములు రోడ్డు పై బైఠాయించారు. బైరి నరేష్ ను తక్షణం అరెస్టు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని స్థానిక గురుస్వాములు తెలిపారు. ఇట్టి వివాదాస్పద వ్యాఖ్యలను వెనక తీసుకుని అయ్యప్ప స్వాములకు క్షమాపణ కోరాలని గురుస్వాములు డిమాండ్ చేశారు. అయ్యప్ప స్వామి కారణజన్ముడని తెలియకుండా ఏదో మాట్లాడితే నాలుకలు కోస్తామని గురుస్వామి హెచ్చరించారు. మర్యాదగా క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తామన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు , విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు జేఎన్టీయుహెచ్ సుల్తాన్ పూర్ విద్యార్థిని ఎంపిక

మండల పరిధిలోని సుల్తాన్ పూర్ జేఎన్టీయూ యూనివర్సిటీ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న జీ. స్వర్ణలత జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా శుక్రవారం నాడు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. జీ. నర్సింహా మరియు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వై. రాఘవేందర్ రావు విద్యార్థినికీ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ నెల 22 నుంచి 25 వరకు హైదరాబాద్ జేఎన్టీయూ యూనివర్సిటీలో జరిగిన బాస్కెట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైంది. జనవరి 4 నుండి 8 వరకు తమిళనాడు లోని మద్రాస్ యూనివర్సిటీలో నిర్వహించే జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొంటుదనీ ఫిజికల్ డైరెక్టర్ సునీల్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింహా తో పాటు వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్ రావు పాల్గొని విద్యార్థిని స్వర్ణలతను అభినందించారు.

# టి న్ నగర్ కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్ డివిజన్ పరిధిలోని నగర్ కాలనీలో గల పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ గారు
ఈ సందర్బంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ,
సమస్యలను పరిగణలోకి తీసుకోని ,
వారి విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీ లో పాదయాత్ర చేపట్టడం జరిగినది అని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, మియాపూర్ డివిజన్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని,అదేవిధంగా కాలనీ లో నెలకొన్న అన్ని సమస్య లను త్వరలోనే పరిష్కరిస్తానని, రోడ్లు, డ్రైనేజి పనులు చేపడుతామని అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు,విద్యుత్ దీపాలు వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ సహకారంతో
మియాపూర్ డివిజన్ పరిధిలోనీ ప్రతి కాలనీలలో పెండింగ్



పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా శ్రీకాంత్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ స్థానిక నాయకులు రమేష్, చంద్రకళ , నర్సింహులు, నందు, కాలనీ వాసులు , కృష్ణ, మల్లేష్, స్వాతి, శేఖర్, తాతయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి





- ముఖ్యఅతిథిగా రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ టియుడబ్ల్యూజే - హెచ్143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- జిల్లా మహాసభ విజయవంతం వందలాదిగా కదిలిన కలం సైనికులు
- ప్రభుత్వం కు ప్రజలకు వారధి గా జర్నలిస్టులు పనిచేయాలి
- జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్లస్థలాలు
- త్వరలో మండలానికి జర్నలిస్టుల కార్యాలయం ఏర్పాటుకు హామీ
- దేశంలో ఎక్కలేని విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జర్నలిస్టులను ఆదుకుంది ప్రభుత్వం
- టి.యు.డబ్ల్యూ.జే ఏర్పడ్డ తరువాత
- జర్నలిస్టులకు హెల్త్ కార్డు లతో పాటు ఉచిత బస్ పాస్ కూడా ఇస్తుంది

తెలంగాణలోని జర్నలిస్టుల అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ టియుడబ్ల్యూజే - హెచ్143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పేర్కొన్నారు.జర్నలిస్టుల హక్కులు సాధన శ్రేయస్సే ధ్యేయంగా రాజీలేని పోరాటం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కొంగరకలన్ లో కల్వకోలు లక్ష్మీదేవి అమ్మ గార్డెన్లో టీయూడబ్ల్యూజే 143 జిల్లా మహాసభలు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షలు ఉప్పరి శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన అల్లం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం 100 కోట్లు సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు. తెలంగాణ రాకముందు జర్నలిస్టుల సంక్షేమ నిధి 10 కోట్లు ఉంటే నేడు 100 కోట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందజేసినట్లు ఆయన తెలిపారు. గతంలో అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో జర్నలిస్టులకు వైద్య చికిత్సలు ద్వారా జరిగాయని ప్రస్తుతం నిమ్స్ లో మాత్రమే అందుతున్నాయని ఆయన తెలిపారు.అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో జర్నలిస్టులకు హెల్త్ కార్డుల ద్వారా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ను కోరినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు జర్నలిస్టుల సంక్షేమం కోసం 25 కోట్ల నిధులు వెచ్చించి అందజేశామని 500 మంది జర్నలిస్టు కుటుంబాలకు పింఛన్లు అందజేశామని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు సీఎంఆర్ఎఫ్ కింద 6 కోట్లు వచ్చాయని, కరోనా సోకిన వారికి దాదాపు 4,000 మందికి పైగా జర్నలిస్టుల ఏడు కోట్ల రూపాయలు అందజేశామని ఆయన తెలిపారు. మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష, కరోనా తో మృతి చెందిన వారికి లక్షల రూపాయలు చొప్పున అందజేశామని తెలిపారు.. ప్రెస్ అకాడమీ ధార జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అక్రిడేషన్లు అందిస్తూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాదన కోసం పోరాడిన శైలి మన యూనియనే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం కోసం కొట్లాడి పోరాడింది టీయూడబ్ల్యూజే 143 యూనియన్ అని ఆయన సగర్వంగా తెలిపారు. ఉద్యమ కాలంలో 144 సెక్షన్ అమలు చేసిన.. లాఠీలకు తూటాలకు ఎదురొడ్డు ముందుండి పోరాడి రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర క్రియాశీలకమని ఆయన పేర్కొన్నారు. కొన్ని సంఘాలు కేవలం పైరవీల కోసమే ఏర్పడ్డాయని... అలాంటి సంఘాలు ఏవో జర్నలిస్టులు అందరికీ తెలుసని వారిపై మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కొట్లాడిన జర్నలిస్టులను ఆ సంఘం" ఒకప్పుడు హేళన చేసిందని. ఆయన దుయ్యబట్టారు హైదరాబాదులో జనవరి నెల, 8, 9, 10వ తేదీలో జాతీయ మహాసభ నిర్వహిస్తున్నామని ఈ జాతీయ మహాసభలకు భారీ ఎత్తున రాష్ట్రంలోని జర్నలిస్టులంతా తరలిరావాలని నారాయణ పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ టి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిల చేతుల మీదుగా టి యూ డబ్ల్యూ జే జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జనం కోసం జర్నలిస్టులు జనం సమస్యలు తీర్చే విధంగా నిష్పక్షపాతంగా పనిచేయాలని ప్రజాస్వామ్యానికి పత్రికా రంగం నాలుగో స్తంభం లాంటిదని ప్రజలకు వాస్తవాలు అందిస్తూ నిస్వార్థంగా పనిచేయాలని చెప్పారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసింది టియుడబ్ల్యూజే యూనియన్ మాత్రమేనని, జాతీయస్థాయిలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడేందుకు సిద్దం, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, 20 వేలు వైచీలుకు అక్రిడిటేషన్ కార్డులు, అందించడంలో యూనియన్ పాత్ర క్రియాశీలకమని, అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు యూనియన్ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం అవిశ్రాంత పోరాటం చేసి, జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కోసం పోరాడుతున్న యూనియన్ టీయు డబ్ల్యూజే అని పేర్కొన్నారు. తెలంగాణలోని జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి కోసం పోరాడుతుంది మనయూనియన్ మాత్రమేనని. తెలంగాణలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం 100 కోట్లు కేటాయించిన ఘనత మన యూనియన్ కు దక్కిందన్నారు.. రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కార్ మారుతి సాగర్ ఆధ్వర్యంలో, తెలంగాణలో అతి పెద్ద యూనియన్ గా ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రంగారెడ్డి జర్నలిస్టుల పాత్ర క్రియాశీలకం... లాట్లకు తూటాలకు భయపడకుండా.. పోరాటం చేసి తెలంగాణ సాధించడంలో, జిల్లా జర్నలిస్టుల పాత్ర ఎంతో క్రియాశీలకమని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో కరోనా తో పాటు సాధారణంగా మృతి చెందిన ఏడు మంది జర్నలిస్టులకు, మీడియా అకాడమీ ద్వారా ఆర్థిక సహాయంతో పాటు 3000 పింఛను రెండువేల ట్యూషన్ ఫీజు మొత్తం ఐదు వేల రూపాయలు అందిస్తున్న ఘనత మన యూనియన్ కు ఉందన్నారు.కరోనా కష్ట సమయంలో జర్నలిస్టులకు నిత్యవసర అందజేయడంతోపాటు, జిల్లాలో కరోనా బారిన పడ్డ వందలాది జర్నలిస్టులకు 20,000, 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడంలో యూనియన్ ఎంతో కృషి చేసిందని పేర్కొన్నారు.. జిల్లాలో గాయపడిన జర్నలిస్టులకు 50 వేల ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులు అందజేసి జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడిందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణను కోరారు.సభ ప్రారంభం ముందు తెలంగాణ లో మృతి చెందిన జర్నలిస్టుల మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు.జిల్లా లోని ప్రెస్ క్లబ్బులకు మెమొంటోళ్లు అందించి, అధ్యక్ష కార్యవర్గ బృందాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్, బడంగ్ పేట్ మున్సిపల్ చైర్మన్ చిగురంతా పారిజాత నర్సింహారెడ్డి,టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, ఉపాధ్యక్షులు రమేష్ హజారి,జిల్లా ప్రధాన కార్యదర్శి గాదం రమేష్, కోశాధికారి వెంకటేష్, రాజు,జాయింట్ సెక్రటరీలు మహేందర్,హరికృష్ణ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, కార్యదర్శి మహేందర్, పలు నియోజకవర్గాల అధ్యక్షులు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా మహాసభను విజయ వంతం చేసారు.






Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com